ప్రజాశక్తి

సోమవారం 6 మే 2024 1

అనంతపురం

శ్రీ సత్యసాయి

ఇండియా వేదిక అభ్యర్థులను

గెలిపించుకుందాం

సదస్సులో పాల్గొన్న ప్రముఖులు (ఇన్‌సెట్‌లో సిపిఎం పాలిట్ బ్యూరో సభ్యుడు ఎంఎ.బేబి

◆ సిపిఎం, సిపిఐ జాతీయ నాయకుల పిలుపు

◆ అనంతలో 'ప్రజల అజెండా-ఎన్నికల అజెండా కావాలి' సభ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

దేశంలో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవడం ఎంతో ఆవశ్యమని సిపిఎం, సిపిఐ జాతీయ నాయకులు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక నాయకుల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ప్రజల ఎజెండా– ఎన్నికల అజెండా కావాలి' అన్న పేరుతో ప్రాంతీయ సభను నిర్వహించారు. అనంతపురం నగరంలోని చలమారెడ్డి ఫంక్షన్ హాలులో జరిగిన ఈ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ.బేబిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సభలో అనంతపురం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వి.మల్లికార్జున, అనంతపురం అసెంబ్లీ సిపిఐ అభ్యర్థి జాఫర్, రాప్తాడు కాంగ్రెస్ అభ్యర్థి శంకర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎంఎ.బేబి మాట్లా డుతూ మోడీ పాలనలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యా యని ఆందోళన వ్యక్తం చేశారు. చివరకు ఎన్నికల సంఘాన్ని కూడా తమ చెప్పుచేతుల్లో పెట్టుకునే విధంగా నియామకంలో మార్పులు తీసుకొచ్చారని విమర్శించారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియమించేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రధానమంత్రి, సీనియర్ మంత్రి, ప్రతిపక్షనాయకుడు ఒకరు

మిగతా 3లో

మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా

వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ ఏదీ..?



మాట్లాడుతున్న చంద్రబాబు

◆ చేనేతలకు హామీ లేదు ◆ నిరాశ పరచిన అమిత్‌షా పర్యటన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి, ధర్మవరం టౌన్

బిజెపిలో కీలక నాయకుడైన అమిత్ షా జిల్లా పర్యటన అంటే ఏదైనా హామీనిస్తారేమోనని ఉమ్మడి జిల్లా ప్రజలు ఆశగా ఎదురు చూశారు. ప్రధానంగా ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారానికి వస్తుండటంతో చేనేతలకు కేంద్ర ద్వారా ఏమైనా హామీ లభిస్తుందని ఆశించారు. సమస్యగానున్న జీఎస్టీ మినహాయింపు అయినా ఇస్తారేమోనని ఎదురు చూశారు. కాని ఆయన ప్రసంగంలో చేనేతల ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. చివరకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జీఎస్టీ మినహాయింపు రాష్ట్ర ప్రభుత్వమిస్తుందని హామీనిచ్చుకోవాల్సి వచ్చింది. కూటమి పొత్తులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి పోటీ చేస్తోంది. అక్కడ పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి సత్యకుమార్ ఎన్నికల ప్రచారానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం విచ్చేశారు. ధర్మవరం ప్రచారంలో ఆయనతోపాటు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన రాష్ట్ర నాయకులు చిలకం మధుసూదన్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు. అమిత్ షా ప్రచారంలో ఎక్కడా స్థానిక సమస్యల ప్రస్తావన లేదు. చేనేత కార్మికులు ఒకవైపు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ ఆత్మహత్యల నివారణకు కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకుంటుందన్నది చెప్పలేదు. చేనేత పరిరక్షణకు ఎటువంటి భరోసానిస్తారో చెప్పలేదు. ఇకపోతే వెనుకబడిన అనంతపురం జిల్లాకు విభజన సమయంలో ఇస్తామన్న ప్రత్యేక ప్యాకేజీ గురించి కూడా ఎటువంటి హామీనివ్వలేదు. పోలవరం, హంద్రీనీవా గురించి మాత్రం మాట్లాడారు. అంతకు మించి జిల్లాకు కేంద్రం ద్వారా చేయబోయే చర్యలేవి లేవు. బిజెపి నుంచి చేనేత హామీ లేవి లేకపోవడంతో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేనేతకు జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని హామీనిచ్చారు. అదే విధంగా మరమగ్గాలకు రూ500, చేతి మగ్గాలకు రూ.200 మినహాయింపు ఇస్తామని హామీనిచ్చారు. ఈ సభ అనంతరం చంద్రబాబునాయుడు అనంతపురం నగరంలో జరిగిన సభలోనూ పాల్గొన్నారు. అక్కడా వైసిపి ప్రభుత్వంపై చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పించారు. ల్యాండ్ టైటిల్ యాక్టును తీసుకొచ్చి భూములను లాగేసుకునే ప్రయత్నం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నారని విమర్శించారు. ఆయన భూములు పంచేవాడు కాదని... దోచుకునే వాడని ఎద్దేవా చేశారు. వైసిపి

మిగతా 3లో

మూడు రోజుల పాటు

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

8న పాత్రికేయులకు అవకాశం - కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజులపాటు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 7న ఓపీఓలకు అత్యవసర సర్వీసులకు 8వ తేదీ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగీ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో పేర్లు లేని వారు ఓటు కోసం దరఖాస్తు చేసుకుని వారు సైతం తమ ఎన్నికల విధుల ఆర్డర్, గుర్తింపు కార్డులను సంబంధిత ఫెసిలిటీస్ కేంద్రానికి తీసుకెళ్లి ఓటు పొందవచ్చని సూచించారు. జిల్లాలో అత్యవసర సేవలకు సంబంధించి పోలీస్ వారి కోసం 1301 మంది పోలీస్ సిబ్బంది ఈనెల 7,8,9వ తేదీల్లో అవకాశం ఇస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి హోంగార్డు ఉద్యోగులకు పుట్టపర్తిలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌కు ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఎస్ఎస్‌సిఎల్ సర్వీస్ ఉద్యోగులకు 571 మందికి పుట్టపర్తి గణేష్ సర్కిల్ సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గహంలో 8వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. మీడియా ప్రతినిధులు పోస్టల్ బ్యాలెట్ మోడల్ అధికారికి దరఖాస్తులు సమర్పించిన వారికి మాత్రమే ఈనెల 8వ తేదీన బీసీ హాస్టల్‌లో 8వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు.

ప్రత్యేకం 'పురం' పార్లమెంట్ 5లో..

అక్కడంతా అధికారుల పెత్తనమే..!

◆ మారని కదిరి మున్సిపల్ అధికారుల తీరు

◆ అవినీతి అక్రమాలపై పెద్దఎత్తున విమర్శలు

◆ 'కారుణ్య సాయం'పై ప్రజాశక్తి కథనంతో అధికారుల్లో ఉలికిపాటు

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి మున్సిపాల్టీలో కొందరు అధికారుల తీరు మారడం లేదు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు అవినీతి అక్రమాల్లో మునిగిపోయారనే విమర్శలు ఉన్నాయి. న్యాయబద్ధంగా చేయాల్సిన పనులకు కూడా ఓ రేటు నిర్ణయించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇలా కొందరు అధికారుల తీరుతో కదిరి మున్సిపాల్టీపై రోజురోజుకూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజాశక్తి కథనంతో అధికారుల్లో ఉలికిపాటు..!

ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ పట్టణ పరిశుభ్రత కోసం మున్సిపల్ కార్మికులు వారి ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి విధులు నిర్వహిస్తుంటారు. ప్రజల కోసం వారు చేస్తున్న సేవలు చాలా గొప్పవనే చెప్పాలి. కదిరి మున్సిపాల్టీలో ఇలా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో ఏడుగురు చనిపోయారు. వీరికి ప్రభుత్వం నుంచి కారుణ్య సాయం కింద ఒక్కొక్కరికి రూ.2 లక్షల సాయం అందింది.

ఈ సాయం పంపిణీలో కొందరు మున్సిపల్ అధికారులు చేతివాటం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. ఒక్కో కార్మికుని నుంచి రూ.50వేలు తీసుకున్నట్లు సమాచారం. ఈ అవినీతి బాగోతంపై గత నెల 27వ తేదీన ప్రజాశక్తిలో 'కారుణ్య సాయం మంజూరులో అధికారుల చేతివాటం' అన్న శీర్షిక కథనం వెలువడింది. ఈ కథనం మున్సిపాల్టీలో పెద్ద ఎత్తున కలకలం రేపింది. ప్రజాశక్తిలో కథనం రాగానే అప్రమత్తమైన మున్సిపల్ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా గత వారం ఏడుగురు కార్మికుల కుటుంబ సభ్యులను కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. డబ్బులు తీసుకున్న విషయాన్ని విలేకరులకు ఎవరు చెప్పారంటూ కార్యాలయంలోని ఓ అధికారి కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తాము చెప్పినట్లు విధులు నిర్వహించకపోతే కష్టాలు తప్పవనే రీతిలో బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో తాము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదంటూ కార్మికులతో అధికారులు బలవంతంగా కాగితంపై వేలిముద్రలు, సంతకాలు చేయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయం

మిగతా 3లో

జగన్ పాలనలో అప్పులపాలైన రాష్ట్రం : టిడిపి

ప్రజాశక్తి-నార్పల

సీఎం జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందని టిడిపి జిల్లా నాయకులు అలం వెంకట నరసానాయుడు, ఆకల ఆంజనేయలు విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని శక్తినగర్ కాలనీలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బండారు శ్రావణిశ్రీ, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసిపిని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలపై అన్నిరకాల ఛార్జీలు, పన్నులు పెంచి భారం వేశారని ఆరోపించారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి కనుమరుగు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రతాప్‌చౌదరి, ఆలం నాగార్జుననాయుడు, ఉషోదయ సుధాకర్, తెలుగుయువత చంద్రబాబు, ఆకుల తేజ, వడ్డే మహేష్, తలారి హరీష్, చిలమకూరి శీన, పాలగిరి నరేంద్ర, రామానాయుడు, బ్రహ్మ, పోతులయ్య, వడ్డి శీనా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

పుట్లూరు : మండలంలోని చెర్లోపల్లి, రామలింగయపల్లి గ్రామాల్లో టిడిపి నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బండారు శ్రావణిశ్రీ, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రవీంద్రనాయుడు, నారాయణస్వామి, వైకుంఠం తిరుపతినాయుడు, నాగేంద్ర, చిన్న గురుస్వామి, వైకుంఠం సాయినాథ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన పలువురు వైసిపి నాయకులు ఆదివారం టిడిపిలో చేరారు. ఈమేరకు ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణ వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరామ్, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణ అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మండలంలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణంలోని పలు వార్డుల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పి.భరత్‌కుమార్, నాయకులు దిల్కాశీనా, ఎంకె.చౌదరి, ఎస్.కేశవనాయుడు, రవితేజ, నారాయణస్వామి, అబ్దుల్ వహాబ్, ఎస్ఎం.బాషా, కోనంకి కృష్ణ, పిల్లేల్లి కృష్ణయ్య, బోయ వేణుగోపాల్, టి.సురేష్ బాబు, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



టిడిపి కండువాలు కప్పుతున్న గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి పాత్రికేయుడికి పరామర్శ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

ప్రముఖ దినపత్రిక పాత్రికేయుడు వై.రామాంజనేయులు తండ్రి శంకర్ (65) ఇటీవల మృతిచెందడంతో పలువురు నాయకులు ఆదివారం పరామర్శించారు. దీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతున్న శంకర్ వారంరోజుల క్రితం తుదిశ్వాస విడిచారు. దీంతో విషయం తెలుసుకున్న తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ.ప్రభాకర్‌రెడ్డి పాత్రికేయుడి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో రజక వృత్తిదారుల సమైక్య సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య, టిడిపి నాయకులు ఆవులాంపల్లి కేశవరెడ్డి, దివాకర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, గంగరాజు, తలారి లక్ష్మీనారాయణ, నాగేశ్వరరెడ్డి, చిరంజీవి, హరినాథ్‌రెడ్డి, వలి, కొండూరు కేశవరెడ్డి, నగేష్, శేఖర్ వేల్పుల శివ, నాగరాజు, సంజీవులు, ఆది, సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి, నైతుసంఘం మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డియాదవ్, సిపిఐ నాయకులు సూర్యనారాయణరెడ్డి, నారాయణ, లింగన్న, సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి నల్లపాటి తిరుపతినాయుడు

ప్రజాశక్తి-పామిడి

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలని ప్రభుత్వ ఆయూష్ వైద్యాధికారి, పామిడి లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ, లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జయరామ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వాసవీ కళ్యాణం మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని పారదోలడమే లయన్స్ క్లబ్ లక్ష్యమన్నారు. కంటి చూపు బాగుంటేనే అందరూ వారి పనులను విజయవంతంగా చేసుకుంటారన్నారు. లేకుంటే జీవితమే అంధకారం అవుతుందన్నారు. అనంతరం డాక్టర్ సిమ్రాన్ దాదాపు 248 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 101 మందిని శస్త్ర చికిత్సకు సిఫారసు చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన వారందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి రఘువీర్, కోశాధికారి షేక్షావలి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రోషన్ జమీర్, క్లబ్ డైరెక్టర్లు డాక్టర్ గంగశేఖర్, పీసే సుహాన్, ముండే షేక్షావలి, పత్రా శ్రీనివాస్, మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా సెక్రటరీ ఆవుల ప్రసాద్, వాసవీ కళ్యాణ మండపం అధ్యక్షుడు ఇల్లూరు ఉపేంద్ర, నడిమింటి నల్లయ్య, శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్ శివ, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది, లక్ష్మీ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఘనంగా 'ట్రెల్లిస్' వార్షికోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ట్రెల్లిస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు, రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఒ) మాజీ ఛైర్మన్ జి.సతీష్‌రెడ్డి, ప్రముఖ సినీ రచయిత యండమూరి వీరేంద్రనాథ్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి.శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలను సమన్వయం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరమన్నారు. పాఠశాల ఛైర్మన్ శ్రీకాంత్ వడ్డ మాట్లాడుతూ ఇంత గొప్ప వార్షిక దినోత్సవాన్ని నిర్వహించడం, నూతన క్యాంపస్ ప్రారంభోత్సవం నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు వెంకట సిరిదీప్, ఉపాధ్యక్షులు చంద్రగౌడ్, డైరెక్టర్ అనిల్ తేజ, కోశాధికారి నందిని బాదిగర్, కార్యవర్గ సభ్యురాలు అమితప్రియ, ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, పాల్గొన్నారు.

'తోపుదుర్తి'ని మరోసారి ఆశీర్వదించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని తోపుదుర్తి నయనతారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా పేద, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. ముఖ్యంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గం పూర్తి ప్రశాంతంగా ఉందన్నారు. ఈ విషయాన్ని స్వయానా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలే చెబుతున్నారన్నారు. మళ్లీ అలాంటి పాలన రావాలంటే జగన్ సిఎంగా, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా, ఎంపీగా బోయ శాంతమ్మను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తోపుదుర్తి నయనతారెడ్డి

ముమ్మరంగా వాహనాల తనిఖీ

బెలుగుప్ప : సాధారణ ఎన్నికల తనిఖీల్లో భాగంగా ఎఫ్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని రామసాగరం క్రాస్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా డబ్బు, మద్యం తరలిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్బరాజు, కానిస్టేబుల్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బెలుగుప్ప : బెలుగుప్ప తండాకు చెందిన బిపి శ్రీరాములునాయక్ అనారోగ్యంతో మృతిచెందడంతో టిడిపి నాయకులు బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. శ్రీరాములునాయక్ శనివారం రాత్రి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు దహన సంస్కారాల నిమిత్తం ఆదివారం ఉదయం మృతుని భార్యకు రూ.10వేలను స్థానిక నాయకులతో అందజేశారు. అంతేగాకుండా కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వన్నూరుస్వామి, కంచరాముడు, లక్ష్మీనాయక్, లక్ష్మీబాయి, శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చిరిగిన వైసిపి ప్రచారం రథం పోస్టర్

వైసిపి ప్రచార రథం బ్యానర్ల చించివేత

బెలుగుప్ప : మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న వైసిపి ఎన్నికల ప్రచార రథానికి ఉన్న బ్యానర్లను చించివేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వైసిపి ప్రచార రథం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పర్యటించింది. అయితే ప్రచార రథానికి ద్విచక్ర వాహనం అడ్డుపెట్టడంతో అడ్డు తీయమని ఆటో డ్రైవర్ చెప్పాడు. దీంతో ఆగ్రహించిన యువకులు అంజి, భరత్ ప్రచారథానికి కట్టిన బ్యానర్లను చించివేశారు. కాగా బ్యానర్ల చించివేతపై వైసిపి మండల కన్వీనర్ మచ్చన్న స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నేడు సర్వసభ్య సమావేశం

బెలుగుప్ప : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పెద్దన్న అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ సుబ్బరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

హోమ్ ఓటింగ్‌కు 30 మంది ఎంపిక

పుట్లూరు : హోమ్ ఓటింగ్‌కు మండలంలో 30 మందిని ఎంపిక చేసినట్లు తహశీల్దార్ మల్లికార్జున స్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పిడబ్ల్యుడి కింద 12, 85 సంవత్సరాల పైబడిన వారు 18 మందిని హోమ్ ఓటింగ్‌కు ఎంపిక చేసినట్లు తెలిపారు. సోమవారం, మంగళవారాల్లో కూడా కొనసాగనున్నట్లు తెలిపారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

పామిడి : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఆయన కూతురు నైరుతీరెడ్డి, సీనియర్ నాయకులు జానకి రామిరెడ్డి, పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని పాళ్యం, ఆప్పాజీపేట గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బోగాతి మురళీమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాళ్యం నారాయణరెడ్డి, జోజోడే కుమార్, దిలీప్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రెక్కల చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

మృతిచెందిన రమేష్

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీకి చెందిన ఓ రైల్వే ఉద్యోగి ఆదివారం తెల్లవారు జామున ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాలనీకు చెందిన రమేష్(32) వ్యక్తి రైల్వేలో టీసీగా విధులు నిర్వహించేవాడు. అయితే కుటుంబ సమస్యలతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో వాస్రోల్ తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు అతన్ని అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

FORMAT C-1
Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and Address of Candidate: **Daggupati Prasad (Daggupati Venkateswara Prasad) S/o Daggupati Chinnarappa, D.No. 2/57, M.Bandameedapalli Village, Rapthadu Mandal, Anantapur District.**
Name of Political Party : **TELUGU DESAM PARTY**
Name of Election : **General Elections,2024 APLA**
Name of Constituency : **153-Anantapur Urban Assembly Constituency.**
I, Daggupati Prasad (Daggupati Venkateswara Prasad), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	The Special Judicial First-Class Magistrate Mobile for Trial of Cases under PCR Act-cum-II Addl. Junior Civil Judge Court, Ananthapuramu.	56/2015 29/04/2015	The Hon'ble High Court of Andhra Pradesh in I.A.No.1 of 2013 in CRLRC No.1049 of 2023 and the Hon'ble High Court has passed interim order on 20-12-2023 and stayed until next date of hearing.	Under sections 147 (Guilty of rioting), 148 (whoever is guilty of rioting, being armed with a deadly weapons), 307 (Attempt to Murder), 302 (Murder), 120(b) r/w 149 IPC (With a intention by all to commit Criminal Conspiracy) Bhumireddy Prasad Reddy was murdered by some persons. Rapthadu Police have registered a case in Cr.No.56/2015 and included my name as A12. After investigation into the matter, the police have deleted my name in the above case. Subsequently, the complainant by name K.Vamsi Krishna Reddy has filed protest petition in PRC No.16/2019 on the file of the Special Judicial First Class Magistrate Mobile for Trial of Cases under PCR Act-cum- II Addl. Junior Civil Judge Court, Ananthapur. The said court took the case on cognizance under sections mentioned above in column No.C. Aggrieved by the above action, I have preferred an appeal on the file of the Hon'ble High Court of Andhra Pradesh in I.A.No.1 of 2013 in CRLRC No.1049 of 2023 and the Hon'ble High Court has passed interim order on 20-12-2023 and extended interim stay orders until next hearing.

(B) Details about cases of conviction for criminal offences:

Sl. No	Name of Court & Date (s) of Order (s)	Description of office (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not applicable	Not applicable	Not applicable
2	Not applicable	Not applicable	Not applicable
3	Not applicable	Not applicable	Not applicable

Sd/-
DAGGUPATI PRASAD (DAGGUPATI VENKATESWARA PRASAD)
153-Ananthapuramu Urban Assembly Constituency,

సంక్షేమ పాలనకు చిరునామా వైసిపి

హిందూపురం : సంక్షేమ పాలనకు చిరునామాగా వైసిపి నిలుస్తోందని వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్, ఎమ్మెల్యే అభ్యర్థి దీపికలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని 23వ వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్, దీపికతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజలు ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గత ఐదేళ్లుగా సంక్షేమంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత వైసిపిదే అన్నారు. ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతమ్మలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి

గెలిపించుకుందాం

కలిపి నియమిస్తారన్నారు. ఇందులో మెజార్టీ సభ్యులు అధికారపార్టీకి సంబంధించిన వారే ఉండటంతో వారనుకున్న వారినే నియమించడం జరుగుతందన్నారు. తద్వారా తమకు అనుకూలంగానున్న వారినే ఎన్నికల అధికారులుగా నియమించడం జరుగుతుందన్నారు. ఇప్పుడు ఎన్నిక సంఘం నామమాత్రమే అవుతోందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇటీవలి రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా చర్యలేవని విచారం వ్యక్తం చేశారు. ప్రసంగాలు చేసిన ప్రధానమంత్రిని కాదని, పార్టీ అధ్యక్షుడికి తాఖీదులిచ్చి వదిలేసిందని తెలిపారు. అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మోడీ తమ నియంత్రణలో పెట్టుకుంటున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి చేటు అని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవడం లాంటిదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ టిడిపి, వైసిపిలు బిజెపికి అనుకూలంగా మారాయని విమర్శించారు. ఈ ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసిపి మూడు రాజధానులంటే ఏదీ లేకుండా చేసిందని పేర్కొన్నారు. బిజెపికి అనుకూలంగానున్న ఈ రెండు పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా మాట్లాడుతూ మతత్వాన్ని రెచ్చగొట్టి బిజెపి మరోమారు అధికారంలోకి వచ్చేందుకు చూస్తోందన్నారు. ఎన్నికల ప్రచారాల్లోనూ మోది మతాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. అంతేకాకుండా బిజెపి పాలనలో పేదలను కొట్టి పెద్దలకు పంచిపెట్టారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లు దోచిపెట్టారని దుయ్యబట్టారు. రూ.4800 కోట్లు కేవలం ఆయన ప్రచారం కోసమే ప్రజాధనాన్ని వినియోగించారని తెలిపారు. మొదటి రెండు విడతల్లోనే జరిగిన ఎన్నికల తీరు చూస్తుంటే బిజెపికి ఓటమి తప్పదన్నది స్పష్టమవుతోందని చెప్పారు. దేశంలోనున్నది ఎన్డీయే దానికి వ్యతిరేకంగా ఇండియా వేదికనే అని చెప్పారు. ఇండియా వేదిక సభ్యులను ఓటు వేసి ఈ ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షించ బడాలంటే ఇండియా వేదిక సభ్యులను గెలిపించుకోవాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మోడీ ఈ పదేళ్ల పాలనలో ఎక్కడలేని విధంగా నిరోద్యగం పెరిగిందన్నారు. 65 శాతానికి నిరుద్యోగం చేరిందని చెప్పారు. పది పోస్టులకు లక్ష మంది పోటీ పడే పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. అధికారంలోకి రాకముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలన్నది మరచిపోయారని పేర్కొన్నారు. మతాన్ని రెచ్చగొడ్డటం.. సంపదను కార్పొరేట్లకు పంచిపెట్టడమే మోడీ పదేళ్ల పాలన సరిపోయిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వి.మల్లికార్జున, అనంతపురం అసెంబ్లీ సిపిఐ అభ్యర్థి జాఫర్, రాప్తాడు కాంగ్రెస్ అభ్యర్థి శంకర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సావిత్రి, బాల రంగయ్య, సిపిఎం నగర కార్యదర్శులు ఆర్‌వి.నాయుడు, వి.రామిరెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పాల్గొన్నారు.

వెనుకబడిన ప్రాంతానికి ప్యాకేజీ ఏదీ ?

ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి ఆగిపోయిందని చెప్పారు. ఒక్క పరిశ్రమ అయినా ఇక్కడికొచ్చిందని ప్రశ్నించారు. వైసిపి పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అక్కడంతా అధికారుల పెత్తనమే..!

తెలుసుకున్న కార్మిక సంఘం నాయకులు మున్సిపల్ ఉన్నత స్థాయి అధికారిని కలిసి కార్మికుల పక్షాన మాట్లాడారు. అవినీతిపై వార్తాకథనం వస్తే సంబంధిత అధికారులను విచారించాల్సింది పోయి ఇలా కార్మికులతో బలవంతంగా సంతకాలు చేయించుకోవడం ఏమిటంటూ అధికారులను నిలదీశారు. అధికారులు మాత్రం దీనికి పొంతనలేని సమాధానాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు.

అక్రమార్జనకు ప్రాధాన్యత

కదిరి మున్సిపాల్టీలో కొందరు అధికారుల అవినీతి పరాకాష్టకు చేరిందనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి పనికీ ఓ రేటు నిర్ణయించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. గతంలో ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగుల ప్రొహిబిషన్‌ను డిక్లరేషన్ చేసింది. ఈ సందర్భంలో మున్సిపాల్టీలోని ఓ అధికారి ప్రొహబిషన్ డిక్లరేషన్ నిమిత్తం సంబంధిత సచివాలయ ఉద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు విమర్శలు ఉన్నాయి. మున్సిపాల్టీలో ఏ పనికి సంబంధించిన ఫైళ్లపై సంతకం పెట్టాలన్నా పైకం ముట్టజెబితేనే పని జరుగుతుందనే వాదన విన్పిస్తోంది. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా కదిరి కదిరి మున్సిపాల్టీలో కొత్త రకం నిబంధనలు అమలవుతున్నట్లు తెలుస్తోంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న శానిటేషన్, ఎన్విరాన్మెంట్స్ సెక్రెటరీలకు రాష్ట్ర హెచ్‌ఆర్ఎస్ లాగిన్‌లో సాధారణ సెలవులు ఉన్నట్లు చూపిస్తుంది. కదిరిలో మాత్రం ఆదివారం, ఇతర సెలవిదినాల్లో కూడా ఈ సిబ్బందితో పనులు చేయించుకుంటున్నారు. ఇలా కదిరి మున్సిపాల్టీలో కొందరు అధికారులు ఇష్టారీతిన వ్యవహరించి అక్రమాలకు పాల్పడుతూ పురపాలక సంఘానికి చెడ్డ పేరు తెస్తున్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి లోతైన విచారణ జరిపిస్తే అవినీతి అధికారుల బాగోతం బయటకు వస్తుందని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
సోమవారం 6
మే, 2024

జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘా

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి - పుట్టపర్తి బ్యూరో

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ప్రణాళిక బద్ధంగా గట్టి నిఘా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లో డిఆర్ఓ కొండయ్య తో కలసి ప్రొహిబిషన్, ఎక్సైజ్, సెబ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీలు, దాడులు తదితరు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులందరూ సమన్వయంతో బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలకృష్ణన్, సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సుబ్రహ్మణ్యం, సెబ్ సిఐలు కన్నయ్య, మోహన్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ సిఐలు లలితా దేవి, నాగేంద్రమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్ బాబు



అన్ని రంగాల్లోనూ బీసీలు కీలకం

జిసీల ఆత్మీయ సదస్సులో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - కదిరి బ్యూరో

బీసీలు అంటే వెనకబడిన వారు కాదని చట్టసభలతో పాటు అన్ని శాఖల్లోనూ వెన్నెముక లాంటి వారని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని దత్త ఘంక్షన హాల్లో వైసిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల వెంకటరమణల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి బివిస్ మక్కూల్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అడగకుండానే చట్టం చేసి బీసీలకు అస్సింటిలోనూ 50 శాతం వాటా ఇస్తున్న జగనన్నకు బీసీలు అండగా నిలబడాలన్నారు.

రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య

బీసీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ బత్తల హరిప్రసాద్‌ను బీసీ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, లీగల్ సెల్ జోనల్ ఇన్‌ఛార్జి లింగాల లోకేశ్వర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, నియోజకవర్గ బీసీ నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వాలంటీర్‌తో ఓటరు స్లిప్‌లు పంపిణీ

బిఎల్ఓపై చర్యలు శూన్యం

ప్రజాశక్తి - తనకల్లు

మండల పరిధిలోని కోటూరు గ్రామంలో బిఎల్ఓ ఓటరు స్లిప్‌లను వాలంటీర్‌చేత పంపిణీ చేయించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓటర్ స్లిప్‌లను బిఎల్ఓలే పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. అయితే ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేసిన బిఎల్ఓ వాలంటీర్ చేత ఓటరు స్లిప్‌లను పంపిణీ చేయించారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. అయితే ఇప్పటివరకు సంబంధిత బిఎల్ఓపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయంపై స్థానిక తహశీల్దార్ శోభ సువర్ణమ్మను వివరణ అడగగా బిఎల్ఓకు ఆరోగ్యం సరిగా లేకపోవటంతో వాలంటీర్ ఆమె వద్దకు వచ్చిందని తెలిపారు. అయితే వాలంటీర్ శ్రీలత శుక్రవారం తన వాలంటీర్ పదవికి రాజీనామా చేసినట్లు ఎంపీడీవో పూల నరసింహులు తెలిపారు.

పుట్టపర్తికి ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలకులు

పుట్టపర్తి రూరల్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా ఐపీఎస్ (రిటైర్డ్) ఆదివారం సాయంత్రం ప్రశాంతి నిలయంలోని శాంతిభవనానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ప్రశాంతి భవనం వద్ద ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలకులను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ విష్ణు, పోలీస్ అధికారులు ఉన్నారు.

వాలంటీర్లు రాజీనామా

ముదిగుబ్బ: మండలంలోని పలువురు వాలంటీర్లు రాజీనామా చేశారు. దొరిగల్లు పంచాయతీలో 21 మంది, ఎబిపల్లి తండాలో 10 మంది గుడ్డంపల్లి తండాలో 9 మంది రాజీనామా చేశారు. వీరు ఆయా గ్రామ సచివాలయాల్లో తమ రాజీనామా పత్రాలను సమర్పించారు, మండలంలో ఇప్పటివరకు 168 మంది రాజీనామా చేసినట్లు ఎంపీడీవో నాగ శేషాచల రెడ్డి తెలిపారు

వైసిపి హయాంలో కన్పించని అభివృద్ధి : టిడిపి

పార్టీలోకి చేరిన వారితో కంబికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి - ఓబుళదేవరచెరువు

వైసిపి ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి కన్పించలేదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని సున్నంపల్లి పంచాయతీలోని పెద్దగుట్టపల్లి చౌడేపల్లి, మహమ్మదాబాద్ క్రాస్, తదితర గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరిగి టిడిపి అధికారంలో వస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర,ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, బోయపల్లి శివారెడ్డి, మండేజీ ఆరిఫ్ ఖాన్, అంజినప్ప, షేను, నాగేంద్ర, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌కు మద్దతుగా ఆపార్టీ స్థానిక నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే చేకారే లబ్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి శేఖర్ రెడ్డి, శంకర్ నాయుడు, రాజారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కుంచె నాగేంద్ర ప్రసాద్, కాడి ప్రవీణ్ కుమార్, మహబూబ్ బాషా సోంపాలెం నాగభూషణ, ఆనంద రెడ్డి, తోట సరోజమ్మ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుకుంట వెంకటప్రసాద్ కార్యకర్తలతో మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని గాండ్లపెంట, తెలుగుబ్బువారిపల్లి, జీనులకుంట, కోట్లపల్లి, పోతిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సి. కొండయ్య, అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి, శివప్ప నాయుడు, డి గంగరాజు తదితరులు పాల్గొన్నారు

పుట్టపర్తి క్రైమ్: ప్రజా సంక్షేమమే టిడిపి ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని బొంతలపల్లి పంచాయతీలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు ఆ గ్రామంలోని టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పల్లె సింధూర మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే టిడిపి ధ్యేయమని పేర్కొన్నారు. ఈసందర్భంగా బొంతల పల్లి పంచాయతీలో సుమారు 20 కుటుంబాలు టీడీపీ అభ్యర్థి సమక్షంలో టిడిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కదిరి టౌన్ : నల్లచెరువు మండలంలోని వైసిపికి చెందిన వైస్ ఎంపీపీ నారాయణస్వామితో పాటు పంతుల చెరువు మాజీ సర్పంచి కిష్టప్ప తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నల్లచెరువు మండలంలోని తెల్లగుట్టపల్లి, పంతులచెరువు, ఇందుకూరుపల్లి, గ్రామాలకు చెందిన 80 వైసిపీ కుటుంబాలు ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో సొంత పార్టీ నాయకులతోపాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. చంద్రబాబుతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రహించి టిడిపిలోకి చేరుతున్నారని వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆన్నారు.

ప్రత్యేకం 'పురం' పార్లమెంట్

జిల్లాలోని హిందూపురం పార్లమెంట్ నియోజక వర్గానికి ప్రత్యేకత ఉంది. పార్లమెంట్, అసెంబ్లీ ఉమ్మడి కేంద్రం అయిన ఆ ప్రాంతం నుంచి పలువురు ప్రముఖులు ఎన్నికయ్యారు. అసెంబ్లీ నుంచి నందమూరి తారకరామారావు ఎన్నికై ముఖ్యమంత్రిగా పని చేయగా, పార్లమెంట్ నుంచి నీలం సంజీవరెడ్డి ఎన్నికై లోక్‌సభ స్పీకర్ తర్వాత రాష్ట్రపతిగా పని చేశారు. 80 దశకం నుంచి హిందూపురం అనగానే జేసీ నాయుకులే గుర్తుకు వస్తారు. ఎందుకంటే ఇక్కడి నుంచి అత్యధికులు జేసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందారు. స్థానికేతరులకు అవకాశం ఇవ్వకుండా స్థానికులే ఎక్కువ సార్లు ఎంపీలుగా గెలుపొందారు. ప్రతి ఎన్నిక ఇక్కడ రసవత్తరంగానే జరుగుతూ ఉంటుంది. బలిలో మేమూమేమీలు లేకున్నా పాటీ మాత్రం నువ్వా.. నేనా అన్నట్లు ఉంటుంది.

ప్రజాశక్తి- హిందూపురం

ఎంపీలుగా ఎన్నికైన వారిలో అత్యధికులే సామాన్యులే...

నీలం సంజీవరెడ్డి ఎన్నికైన ప్రాంతం

పురంలో ప్రతిసారి రసవత్తర పోరు



ఎన్నికల సమయానికి పెనుకొండ కేంద్రంగా పార్లమెంటు నియోజకవర్గం ఉండేది. తరువాత 1957 సంవత్సరంలో హిందూపురం పార్లమెంటు నియోజవర్గం ఏర్పాటైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో 16సార్లు ఎన్నికలు జరిగాయి. పెనుకొండలో కలిపి అయితే 17 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇందులో తొమ్మిదిసార్లు కాంగ్రెసు పార్టీకి చెందిన వారు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యారు ఒకసారి కాంగ్రెసు (ఐ) గెలుపొందగా, ఐదు సార్లు టిడికికి చెందిన వారు గెలుపొందారు. ఒక్కోసారి కెఎంపికి, వైసిపి గెలుపొందాయి.

నీలం సంజీవరెడ్డి ఇక్కడి నుంచే...

హిందూపురం పార్లమెంట్ నుంచి పలువురు ప్రముఖులు ప్రాతినిధ్యం వహించారు. గెలుపొందిన ఉద్దంపల్లి మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి ఒకరు. 1967లో ఆయన ఇక్కడి నుంచి లోకసభకు పోటీ చేసి విజయం సాధించారు. ఈ సమయంలోనే ఆయన స్వీకరుగానూ పని చేశారు. మరోమారు నంద్యాల నుంచి గెలుపొంది స్వీకరు అయిన తరువాత రాష్ట్రపతి అయ్యారు. బయ్యపురెడ్డి మూడుసార్లు ఇక్కడి నుంచి ఎంపీ అవగా, గంగాధర్ మూడుసార్లు, కెవిఆర్.రెడ్డి రెండుసార్లు, నిమ్మల కిష్టప్ప రెండు సార్లు గెలుపొందారు. కల్లల్ నిజామొద్దీన్ ఒకసారి ఎస్.రామచంద్రారెడ్డి, కె.రామచంద్రారెడ్డి, బికె.పార్థసారధి ఒకసారి , గోరంట్ల మాధవ్ ఒక్కసారి గెలుపొందారు. బరిలో బీసీలు ఇపుడు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పోటీ టిడిపి, వైసిపిల మధ్యనే ఉండనుంది. టిడిపి తరపున బికె పార్థసారధి పోటీ చేస్తుండగా వైసిపి తరపున బోయశాంతమ్మ బరిలో నిలిచింది. ప్రస్తుత హిందూపురం పార్లమెంట్‌కు టిడిపి నుంచి బికె.పార్థసారధి, వైసిపి తరపున బోయశాంతమ్మ పోటీ చేస్తున్నారు.బికె. పార్థసారధి ఎంపీగా, జెడ్పీ ఛైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, టిడిపి జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉంది. అయితే వైసిపి తరపున బరిలో ఉన్న బోయశాంతమ్మ కర్నాటక రాజకీయాల్లో ఉన్నప్పటికీ రాష్ట్ర రాజకీయాలకు కొత్త. ప్రధానంగా వీరి మధ్య ఉన్న ఈ పోటీలో ఎవరు విజయం సాధిస్తారో చూడాలి.

వైసిపి ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ

నీలం సంజీవరెడ్డి



టిడిపి ఎంపీ అభ్యర్థి బికె. పార్థసారధి

హిందూపురం పార్లమెంట్ నుంచి ఎన్నికైన ఎంపీ అభ్యర్థులు

సం॥	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప అభ్యర్థి	పార్టీ	మెజార్టీ
1952	కెఎస్.రాఘవాచారి	కెఎంపిపి	కెఎస్.రావు	కాంగ్రెసు	24310
1957	కెవిఆర్.రెడ్డి	కాంగ్రెసు	కెఎస్ఆర్ చార్యులు	పిఎస్‌పి	26488
1962	కెవిఆర్.రెడ్డి	కాంగ్రెసు	ఎరుకలప్ప	ఇండి	29042
1967	నీలం సంజీవరెడ్డి	కాంగ్రెసు	కెవిఎస్‌రెడ్డి	ఇండి	42236
1971	పి.బయ్యపురెడ్డి	కాంగ్రెసు	పి.రవీంద్రారెడ్డి	ఎస్‌సిఒ	124010
1977	పి.బయ్యపురెడ్డి	కాంగ్రెసు	కె.రామచంద్రారెడ్డి	బిఎల్‌డి	90033
1980	పి.బయ్యపురెడ్డి	కాంగ్రెసు(ఐ)	కెఆర్‌సి.రెడ్డి	జనతా	78439
1984	కె.రామచంద్రారెడ్డి	టిడిపి	డి.రెడ్డప్పరెడ్డి	కాంగ్రెసు	155337
1989	ఎస్.గంగాధర్	కాంగ్రెసు	కె.రామచంద్రారెడ్డి	టిడిపి	2168
1991	ఎస్.గంగాధర్	కాంగ్రెసు	కె.రామచంద్రారెడ్డి	టిడిపి	99113
1996	ఎస్.రామచంద్రారెడ్డి	టిడిపి	ఎస్.గంగాధర్	కాంగ్రెసు	172422
1998	ఎస్.గంగాధర్	కాంగ్రెసు	ఎస్.రామచందరాదారెడ్డి	టిడిపి	26138
1999	బికె.పార్థసారధి	టిడిపి	ఎస్.గంగాధర్	కాంగ్రెసు	134636
2004	నిజామొద్దీన్	కాంగ్రెసు	బికె.పార్థసారధి	టిడిపి	1890
2009	నిమ్మలకిష్టప్ప	టిడిపి	పి.ఖాసింఖాన్	కాంగ్రెసు	22835
2014	నిమ్మలకిష్టప్ప	టిడిపి	డి.శ్రీధర్‌రెడ్డి	వైసిపి	97325
2019	గోరంట్ల మాధవ్	వైసిపి	నిమ్మలకిష్టప్ప	టిడిపి	140748

ఎన్నికుల రాజకీయాలు

సామాజిక వర్గాల వారీగా తాయిలాల ఎర

పార్టీలో చేరికల పేరిట కుప్పిగంతులు

ప్రజాశక్తి - రాయదుర్గం

వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక ఓట్లను సాధించేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఓటు బ్యాంకు కొల్లగొట్టేందుకు కులాలు, మతాలు, సంఘాలకు ప్రలోభాలు పెడుతున్నారు. సమావేశాలు, ఆత్మీయ కలయికల పేరిట వివిధ సామాజిక వర్గాలు, మతాలు, సంఘాలకు చెందిన వారిని ఒకచోట కలిపి వారికి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అవసరమైన ప్రయోజనం, లబ్ధి చేకూర్చుతామని హామీలు ఇస్తున్నారు. కొన్ని సంఘాలు, కులాలు, మతాలు ప్రత్యక్షంగా అభ్యర్థులకు తమ ఓటు మీకేనని భరోసా ఇస్తుండగా, మరికొన్నిచోట్ల ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో ఏమోనని ఫలానా పార్టీ అభ్యర్థులకే తమ ఓటు అని వారికే తమ మద్దతు అని రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులకు నాయకులకు నచ్చ చెబుతున్నారు. ఎవరికి వారు వచ్చే ఎన్నికలలో ఫలానా సామాజిక వర్గం, సంఘం, మతానికి చెందిన ఓట్లు తమకే అని లెక్కలు వేసుకుంటున్నారు. ప్రొద్దున మందిరాల వద్ద ఎన్నికల ప్రచారం నిమిత్తం అయినప్పటికీ వాటి వెలుపల ఓటర్లను కలిసి ఎన్నికలలో తమకే ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.

ఓట్ల కోసం పార్టీలో చేరికల పాట్లు....

ఎన్నికలలో ఓటు బ్యాంకును పెంచుకునేందుకు అభ్యర్థుల కులాలు, మతాలు, సంఘాలు సామాజిక వర్గాలను ప్రలోభ పెట్టడమే కాక పార్టీలో చేరికల పేరిట పెద్ద ఎత్తున కుప్పిగంతులకు తెర తీశారు. నిత్యం ఫలానా పార్టీకి చెందిన కుటుంబాలు ఆ పార్టీని వీడి తమ పార్టీలో చేరుతున్నాయని రెండు ప్రధాన పార్టీల నాయకులు ప్రచారాలు చేస్తుకుంటున్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నారో, ఏ పార్టీకి రాజీనామా చేసి ఏ పార్టీలో చేరారో తెలియని గందరగోళ పరిస్థితి ఇక్కడ నెలకొంది. మంకొన్నిచోట్ల బలవంతంగా మెడలో కండువా వేసి పార్టీలో చేరినట్లు ప్రచారం చేసుకుంటున్నారని, తామూ ఆ పార్టీని వీడలేదని కొందరు ప్రకటిస్తున్నారు. రాయదుర్గంలో ప్రధాన పార్టీల శిబిరాలలో పార్టీలో చేరికలు నిత్యకృత్యం అయిపోయాయి.

అభ్యర్థులకు పెరిగిన ఎన్నికల వ్యయం

ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రకటనను ప్రకటించినప్పటి నుండి నోటిఫికేషన్ వెలువడటం, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, ఎన్నికల ప్రచారం, పోలింగ్ గడువు కాలం పెరగడంతో అభ్యర్థుల ఎన్నికల వ్యయం గణనీయంగా పెరిగింది. ఓవైపు మండే ఎండల తాకిడి, మరోవైపు పాఠశాలకు సెలవులు, పంటలు లేక రైతులు, వ్యవసాయ కూలీలు ఖాళీగా ఉండటం అదే సమయంలో ఎన్నికల ప్రకటన వెలువడటం తదితర కారణాలతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు భారంగా మారింది. వేసవి కాలం కావడంతో అభ్యర్థి మరియు అనుచరులు ప్రచారం నిమిత్తం వాహనాలలో తిరగడం, వారి భోజనం, మధ్యం ఇతర ఖర్చులు గణనీయంగా పెరిగాయి. ఆయా ప్రధాన పార్టీల శిబిరాల వద్ద భోజనాలకే నిత్యం పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. ఎన్నికలో ప్రచారం నిమిత్తం నామమాత్రంగా వాహనాలకు ఎన్నికల అధికారుల వద్ద అనుమతి తీసుకున్నప్పటికీ, అనధికారికంగా పెద్ద సంఖ్యలో వాహనాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే ఇవేవీ ఎన్నికల వ్యయ పరిశీలకుల దృష్టికి వెళ్లడం లేదు. ఎన్నికలలో గెలుపు ప్రతిష్ఠాత్మకం కావడంతో ఓటుకు రూ. వెయ్యి నుండి 1500 రూపాయలు చెల్లించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరి ఇవి ఏమాత్రం అభ్యర్థుల గెలుపును ప్రభావితం చేస్తాయో ఎన్నికల ఫలితాల అనంతరమే తెలుస్తోంది.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని పుట్టపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి, సుబ్బరాయన పల్లి, పెడపల్లితండా, బత్తలపల్లి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెసును గెలిపించాలని ఓటర్లను

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి

అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీచరణ్‌రెడ్డికి పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు

జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి : శ్రీచరణ్ రెడ్డి

సోమందేపల్లి : సిఎం జగన్‌తోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ భర్త శ్రీచరణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం పెనుకొండ మండలం దుద్దేబండ పంచాయ తీలోని గొందిపల్లి, దుద్దేబండ, చంద్రగిరి, గొల్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందాలంటే వైసిపిని ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఉషశ్రీచరణ్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన వెంట ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, దుద్దేబండ సర్పంచి గౌతమిశ్రీకాంత్‌రెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ సల్లా సూర్య ప్రకాష్‌రెడ్డి, కర్రా సంజీవరెడ్డి, వైశాలిజయారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ముకుందరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, దుర్గప్ప, చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిన నాయకులు

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

మడకశిర : మండలంలోని గౌడనహళ్లి పంచా యతీ పరిధిలోని జమ్మనపల్లి, తురకవాండ్లపల్లి గ్రామాలకు చెందిన 30 టిడిపి కుటుంబాలు ఆదివారం వైసిపిలో చేరాయి. క్రిష్టప్ప, ప్రకాష్, నజీర్‌బేగ్, జబివుల్లా, నరసింహారెడ్డి, నూరుల్లా, బాలకృష్ణ, టైలర్ తిరుమలప్ప, రామాంజనేయులు, ఆంజనేయు లు, రవి కాంత్, ఖాజాహుస్సేన్, హరీష్, వైఎన్.రవిశేఖర్‌రెడ్డి టిడిపిని వీడి వైసిపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధనరెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. క్యాత్రమంలో వక్కలిగ స్టేట్ డైరెక్టర్ నాగరాజుగౌడ్, సర్పంచి హనుమంతప్ప, ఎంపిటిసి రామలిం గప్ప, జగన్నాథ్, బుడ్డప్ప, జయరాం, గంగాధరప్ప, తిప్పన్న, అంజనప్ప, చిన్న నరసింహా, నరసింహమూర్తి పాల్గొన్నారు.

125 మందికి ఉచిత ఖత్నా

రాయదుర్గం : పట్టణంలోని అంజుమన్ అజ్మతుల్ ఇస్లాం అహలే సున్నత్ వల్ జమాత్ తరపున ఆదివారం నిర్వహించిన ఉచిత ఖత్నా క్యాంపులో 125 మంది పిల్లలకు ఉచితంగా సున్తీ(వడుగులు) చేయించారు. సున్తీ చేయించుకున్న వారికి అంజుమన్ కమిటీ అధ్యక్షులు బ్రెడ్ శర్మాస్, కమిటీ సభ్యులు 11 రకాల నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. అనంతరం సున్తీ చేసిన ఖలీల్ డాక్టర్ తనయులను సత్కరించారు.

బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో సమావేశం

మడకశిర : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు గెలుపును ఎవరూ ఆపలేరని టిడిపి నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. బెంగళూరు మహానగరంలోని శ్రీసాయి కళ్యాణ మండపంలో ఆదివారం బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్య అతిథి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వేలాదిగా ఐటి ఉద్యోగులు తరలివచ్చారు. రాజు మాట్లాడుతూ బెంగళూరుకు వలస వచ్చిన మడకశిర నియోజకవర్గ ప్రజల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం మడకశిర పట్టణంలో పరిశ్రమలు స్థాపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి ఫోరం యువకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి ఎమ్మెస్ రాజు

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై విమర్శలు సరికాదు

ప్రజాశక్తి-సోమందేపల్లి

ఎజిపి ఎం.భాస్కర్‌రెడ్డి

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రతిపక్షాల విమర్శలు సరికాదని పెను కొండ ఎజిపి ఎం.భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలోని తన కార్యాలయం లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రతి పక్షాలు అపోహలు, అనుమానాలు రేకెత్తించి ప్రజలను భయాం దోళనలకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. టైటిలింగ్ యాక్ట్ అనేది సంపూర్ణ సమగ్ర భూయాజమాన్య హక్కు చట్టం అన్నారు. ఈ చట్టం ఎవరి భూములపై వారికే సంపూర్ణ హక్కులు కల్పిస్తుందని భూ కుంభకోణాలు, అక్రమాలను నిరోధిం చడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ యాక్ట్ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిం చిన భూ చట్టం అన్నారు. ఈ చట్టం విషయంలో 2019 లోనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ముసా యిదా పంపిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నీతి ఆయోగ్, ప్లానింగ్ కమిషన్ సిఫారసు మేరకు చేయబడుతుందని, ఇంకా ఈ చట్టం అమలు కావడానికి ముఖ్యంగా దేశవ్యాప్తంగా సమగ్ర భూ సర్వే చేయాల్సి ఉందన్నారు. దేశంలో బ్రిటిష్ కాలంలో భూముల సర్వే సమగ్రంగా జరిగిందని, అయితే ఇప్పటివరకూ సమగ్ర భూ సర్వే జరగలేదన్నారు. భూ సమగ్ర సర్వే చేసిన తర్వాతే న్యాయనిపుణులు, మేధావులు, రెవెన్యూ అధికారుల సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాత అన్ని రాష్ట్రాల్లో ఈ చట్టం అమలులోకి వస్తుందని తెలిపారు. ఇంకా ఈ చట్టం రూపొందించడానికి కసరత్తు జరగాల్సి ఉందని, అయినప్పటికీ అమలు కానీ చట్టం గురించి అమలైందని ప్రజల్లో ముఖ్యంగా రైతుల్లో అపోహలు కల్పిం చడం, భయాందోళనలకు గురి చేయడం చట్టవ్యతిరేక చర్య అన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో ప్రభుత్వంపై రైతులు, ప్రజల్లో లేనిపోని అపోహలు, అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ఇది దుర్మార్గం అన్నారు. ఈ చట్టం వల్ల రైతులకు ఎలాంటి నష్టం ఉండదన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కృషి

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకి సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చడానికి తన వంతుగా కృషి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు తెలిపారు. పట్టణంలోని బాలాజీ నగర్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ వాల్మీకి కులస్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు హాజరై మాట్లాడా రు. ముందు నుంచి వాల్మీకి కులస్తులు టిడిపికి అండగా ఉన్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసేలా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, పట్టణ కన్వీనర్ మనోహర్, ఓబులేసు, మాధవరాజు, మంజునాథ్, బాజీ పల్లెప్ప, ఉమాశంకర్, హనుమంతు, శ్రీనివాస్, వాల్మీకి సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ధర్మవరం అభివృద్ధి ఊసెత్తని అమిత్‌షా

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థనారాయణ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రంగన అశ్వర్థనారాయణ

ధర్మవరంలో సభ పెట్టారే కాని ఇక్కడి అభివృద్ధిపై ఎలాంటి హామీని ఇవ్వలేదని ధర్మవరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థనారాయణ విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మవరంలో అమిత్‌షా, చంద్రబాబునాయుడు పెట్టిన మీటింగ్ వల్ల ధర్మవరం ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. దేశానికి సంబంధించిన అంశం, రాష్ట్రానికి సంబంధించిన అంశం, జిల్లా అంశం, చివరికి ధర్మవరానికి సంబంధించిన అంశం కూడా ఏమి మాట్లాడకుండా సభ ముగించారని విమర్శించారు. తమకు జీఎస్టీ మినహాయింపు ఇస్తారేమో అని ధర్మవరం ప్రజలు సభకు వెళ్లారన్నారు. అయితే అలాంటిదేమీ లేకపోవటంతో నిరాశ చెందారని అన్నారు. పోలవరం రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పిన అమిత్‌షా ఆంధ్రప్రదేశ్‌కు ఏమి చేశారో ఒక్కటైనా చెప్పాలని ప్రశ్నించారు.మీటింగ్‌కు అయిన ఖర్చుతో రెండు, మూడు కాలనీలు అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. చేనేతలు, బీసీలు ఇప్పటికైనా మేలుకోవాలని బీజేపీ అభ్యర్థి చేస్తున్న మాయలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సీపీఐ నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి : తహశీల్దార్

ప్రజాశక్తి-రాయదుర్గం

ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఎన్నికల కమిషన్ కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ చిట్టిబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఈ నెల 3 నుంచి 6వ తేదీలోపు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే డ్రైవర్లు, క్లీనర్లు, వీడియోగ్రాఫర్లు తపాలా ఓటు సౌకర్యాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఈ నెల 5 నుంచి 7వ తేదీలోపు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల బందోబస్తు డ్యూటీలో పాల్గొనే పోలీసు సిబ్బంది ఈ నెల 6 నుంచి 8వ తేదీలోగా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. అత్యవసర సేవల విభాగాల్లో పని చేసే సిబ్బంది ఈ నెల 8 నుంచి 10వ తేదీలోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. హోం ఓటింగ్ సౌకర్యం వినియోగించుకునే వారు ఈ నెల 5 నుంచి 9వ తేదీలోపు ఉపయోగించుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ కల్పించిన పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ సౌకర్యాన్ని సంబంధిత వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు.

ఈవిఎంపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

టిడిపి ఆధ్వర్యంలో ఓటుపై అవగాహన

రొద్దం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో ఈవిఎంలో ఓటు వేసే విషయమై ఓటర్లకు అవగాహన కల్పించారు. తెలుగుతమ్ముళ్లు మండలంలోని తురకలాపట్నం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి టిడిపి అభ్యర్థులకు ఓట్లు ఎలా వేయాలో ఈవిఎంలో సైకిల్ గుర్తును చూపించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

రొద్దం : మండలం వైసిపి యూత్ మాజీ కన్వీనర్ గొబ్బరంపల్లి నరసింహులు ఆదివారం గొబ్బరంపల్లి రవి ఆధ్వర్యంలో పెనుగొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో టిడిపిలో చేరారు. ఆయనకు సవితమ్మ టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈయన ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తుండగా తొలగించడంతో వైసిపి మండల యూత్ కన్వీనర్‌గా పని చేశారు. అనివార్య కారణాల వల్ల వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఆయన మాట్లాడుతూ పెనుకొండలో టిడిపి అభ్యర్థి సవితమ్మ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు రవి, రుద్ర, వజీర్‌బాషా పాల్గొన్నారు.

నరసింహులుకు టిడిపి కండువా వేసి ఆహ్వానిస్తున్న సవితమ్మ

లీగల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ అయిన శ్రీమతి మట్రా పార్వతమ్మ D/o లేట్ లక్ష్మయ్య, R/o D.No:1-1132-5C, అడపాల వీధి, కదిరి పోస్ట్ మరియు ప్రస్తుతం D.No:17-244-5A, ప్రియా గార్మెంట్స్, గంగమ్మ మోరీ దగ్గర, కుటాగుళ్ల పోస్టు, కదిరి గారికి కదిరి గ్రామం S.No.43/1 పైకి A.C.2-61 పైకి Plot No.32 విక్రయపత్రం 874/2002 ద్వారా హక్కు కల్గియున్నది. లోగడ తన బాకీ నిమిత్తం పులివెందుల వాస్తవ్యురాలైన శ్రీమతి వాసం లక్ష్మీదేవి W/o లేట్ నాగరాజు గారికి హామీ నిమిత్తం పైన తెలిపిన ప్లాట్ నెం.32 ను విక్రయ పత్రం 164/2018 గా రిజిష్టర్ చేయించి యిచ్చినారు.అలాగే యిరువురి ఒప్పందం ప్రకారం తిరిగి బాకీ చెల్లించిన పిమ్మట ఈ రిజిష్టర్ దస్తావేజును రద్దు పరుచుటకు సమ్మతించిన అగ్రిమెంటును కూడా పొందియున్నారు. కావున ఎవరైనా పైన తెలిపిన షెడ్యూల్ ఆస్తిని శ్రీమతి వాసం లక్ష్మీదేవి ద్వారా క్రయ విక్రయాలు, లావా దేవీలు జరిపిన యెడల అవి చిల్లనేరవని తెలియజేయడమైనది.

ఎన్.ప్రేమ్‌రాజ్, B.Sc.B.L.,
హై కోర్టు న్యాయవాది, మంగళగిరి.

In the court of the Hon'ble Motor Accidentcs Claims Tribunal (District Judge)::Ananthapuramu
M.V.O.P.No: 259/2023

Between:
Besta Narayana Swamy ...Petitioner
And
I.Irshad Khan and 2 Others ...Respondants
Notice to Respondant No:R1 and R2

1.Irshad Khan S/o Alauddin Khan R/o Chainapur (Village) Bhabua (Dist) Bhihar State-821103, (Driver of The Lorry NL-01-AB-0420)
2.Bharath Carriers Ltd Represented by its Authorized Signatury, Somathanephola, 310/A/4, Nextto Toll Naka Mumbai, Pune Road, Talegaom, Pune, 410506 (owener of Lorry No.NL-01-AB-0420)

ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా ప్రతివాదులు R1 and R2 హాజరు నిమిత్తం పై కోర్టు నందు 10/05/2024 వ తేదిన వాయిదా వున్నది. కావున పై తేది రోజు ఉదయం 10:30 గంటలకు స్వతహాగా కానీ లేదా వకీలు ద్వారా గాని హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించెదరు.

(By order of the court)
J.SREENIVASULU,
Advocate, Anantapuramu,

ఒక్కలిగలను ఓబీసీలో చేర్చడానికి కృషి

సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

ప్రజాశక్తి-మడకశిర

ఒక్కలిగ కులస్తులను బీసీ జాబితాలో నుంచి ఓబీసీలో చేర్చడానికి కేంద్రంలో తన వంతుగా కృషి చేస్తానని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి తెలిపారు. పట్టణంలోని నీలకంఠ కోల్డ్ స్టోరేజ్‌లో ఆదివారం నియోజకవర్గంలోని ఐదు మండలాల వక్కలిగ సంఘం ముఖ్య నాయకులు, సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రఘువీరా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓసీలుగా ఉన్న వక్కలిగలను దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో బీసీ జాబితాలోకి చేర్చామన్నారు. అయితే కేంద్రంలో ఓబీసీగా మార్చకపోవడంతో వక్కలిగ సామాజిక వర్గంలోని నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ప్రతి ఒక్కరికీ మేలు జరగాలనే ఉద్దేశంతో వారిని ఓబీసీగా చేర్చడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కె.సుధాకర్, మండల కన్వీనర్లు గౌడప్ప, లోకేష్, గురుమూర్తి, మందలపల్లి నాగరాజు, శ్రీనివాసరెడ్డి, రావుడి తిప్పేస్వామి, కాంట్రాక్టర్ రంగనాథ్, రాళ్లపల్లి నారాయణ గౌడ్, జగన్నాథ్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున, వక్కలిగ కులస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

పట్టణంలోని నీలకంఠ కోల్డ్ స్టోరేజ్‌లో ఆదివారం నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి టిడిపి, వైసిపి నాయకులు భారీగా కాంగ్రెస్‌లో చేరారు. వారికి సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరా కాంగ్రెస్ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారు మాట్లాడుతూ గత పదేళ్లలో టిడిపి, వైసిపి పాలనలో తమకు ఎలాంటి న్యాయం జరగదని, కాంగ్రెస్ పార్టీలోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి రఘువీరా సమక్షంలో పార్టీలో చేరామని తెలిపారు. రొళ్ల మండలం కాకి గ్రామం నుంచి మాజీ సర్పంచి తిమ్మయ్యగౌడ్, యువ నాయకుడు గోవిందరాజ్ ఆధ్వర్యంలో 60 వైసిపి కుటుంబాలు, అలుపునపల్లిలో యువకులు, గౌడనహళ్లిలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.సుధాకర్, కన్వీనర్లు గౌడప్ప, లోకేష్, గురుమూర్తి, మందలపల్లి నాగరాజు, మంజునాథ్, బాబు, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ గౌడ్, జగన్నాథ్, మల్లికార్జున, తిప్పేస్వామి పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెలుగుతమ్ముళ్లు

ముమ్మరంగా ఇంటింటికీ టిడిపి

ప్రజాశక్తి-రొద్దం

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కోగిర, ఎల్‌జిబి నగర్ గ్రామాల్లో తెలుగుతమ్ముళ్లు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. వారు పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత, హిందూపురం ఎంపి అభ్యర్థి బికె.పార్థసారథికి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, నరసింహులు, చిన్నప్పయ్య, మాధవనాయుడు, జివిపి నాయుడు, టైలర్ ఆంజనేయులు, తురకలాపట్నం నాగేంద్ర, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో గుండుమల, ఎంఎస్ రాజు

కాంగ్రెస్ నుంచి టిడిపిలో చేరిక

మడకశిర : పట్టణంలోని బాలాజీనగర్ టిడిపి కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు టిడిపిలో చేరారు. మండలంలోని కల్లుమర్రి గ్రామపంచాయతీకి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మల్లేశప్ప, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ శివరాంగౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు పసుపు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కల్లుమర్రి సర్పంచి నాగరాజు, నారాయణ గౌడ్, నరసయ్యగౌడ్, మూర్తి, వీరకేతప్ప, రంగనాథ్, మోహన్, నారాయణప్ప, కదిరి నరసింహమూర్తి, పెద్దమూర్తి, వెంకటేశ, రామలింగప్ప, పూజామూర్తి, సోమిరెడ్డి, నరసన్న, సిద్ధప్ప, బద్రీనాథ్, రాజగోపాల్, ప్రభాకర్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం సమగ్రాభివృద్ధే లక్ష్యం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని

కంబదూరు మండలం తాళ్లూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న అమిలినేని సురేంద్రబాబు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గం నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. ఆయన ఆదివారం కంబదూరు మండలంలోని పాలూరు, కొత్తూరు, కొత్తమిద్దెల, ఐపార్సపల్లి, తదితర గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు సురేంద్రబాబుకు అపూర్వ స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఆయన గ్రామ వీధుల గుండా రోడ్ షో ద్వారా ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపిస్తే తాళ్లూరు చెరువుకు నీరు నింపి ఈ ప్రాంత రైతులను అన్ని విధాలా ఆదుకుంటానని తెలిపారు. అవినీతి, అక్రమాలను తావు లేకుండా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఇకపై నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు, అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యాలు ఉండవని భరోసా ఇచ్చారు. పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పని చేద్దామని కోరారు. ఈ నెల 13వ తేదీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, అంబికా లక్ష్మినారాయణను ఎంపిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, కుందుర్పి మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి వందలాది మంది టిడిపిలో చేరగా సురేంద్రబాబు పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కరణం రామ్మోహన్ చౌదరి, లక్ష్మీనారాయణ, డి.వెంకటేశులు, మండల కన్వీనర్ శివన్న, గోళ్ల సర్పంచి కవిత, బుజ్జన్న, గోళ్ల వెంకటేశులు, శ్రీరాములు, ధనుంజయ పాల్గొన్నారు.

ఉషశ్రీచరణ్ సమక్షంలో వైసిపిలో చేరిన నాయకులు

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని కలిపి పంచాయతీ సర్పంచి శివరాజ్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, చోలేమర్రి పంచాయతీలో 20 కుటుంబాలు శనివారం రాత్రి వైసిపిలో చేరాయి. వారికి పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోమారు వైసిపిని ఆదరించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, బోయ శాంతమ్మను ఎంపిగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కలిపి పంచాయతీ సర్పంచ్ శివరాజు, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిని చిత్తుగా ఓడించండి

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట



టిడిపిలో చేరిన వార్డు మెంబర్లతో కందికుంట

ప్రజాశక్తి-కదిరి టౌన్

గత ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన వైసిపి అభ్యర్థులను సార్వత్రిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కదిరి రూరల్ మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఆదివారం వైసిపి మద్దతుదారులైన నలుగురు పంచాయతీ వార్డు మెంబర్లు టిడిపిలో చేరారు. జన్నప్ప, రవినాయుడు, ఉత్తమరెడ్డి, మహేంద్ర, నాగరాజు, తదితర వైసిపి నాయకులు టిడిపిలో చేరగా వారికి కందికుంట పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కందికుంట మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయఢంకా మోగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో జగన్ అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్‌డిఎ కూటమి గెలిస్తేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారందరికీ భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

టిడిపి గూటికి వైసిపి విధేయుడు

రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నమ్మి టిడిపిలో చేరినట్లు వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ సూర్యశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కందికుంట సమక్షంలో టిడిపిలో చేరారు. సూర్యశేఖర్‌రెడ్డి సుదీర్ఘ కాలం వైసిపికి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా సేవలందించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడడంతో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే కూటమితోనే సాధ్యమని గ్రహించి పసుపు కండువా వేసుకున్నానన్నారు. వైసిపికి సుదీర్ఘకాలం సేవలందించినా సముచిత స్థానం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎన్నికల్లో కందికుంట గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తానన్నారు. వైసిపి ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను పూర్తిస్థాయిలో ప్రజలకు వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థులను గెలిపించేందకు కృషి చేస్తానని తెలిపారు.

సవితమ్మకు స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

రాష్ట్రాభివృద్ధి కోసం
చంద్రబాబును సిఎం చేసుకుందాం
టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

ప్రజాశక్తి-గోరంట్ల

రాష్ట్రాభివృద్ధి కోసం టిడిపి అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవడమే మన లక్ష్య మని పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆమె మండలంలోని కొండాపురం, పూలేరు, వెంకటరమణపల్లి గ్రామపంచాయతీల్లో రోడ్ షో నిర్వహిం చారు. సవితమ్మ మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్‌తో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగించిందన్నారు. జగన్ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో స్థానిక యువత వలస పోయారన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బికె.పార్థసారథిని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, నాయకులు మరిరెడ్డిపల్లి నరసింహులు, వెంకటరంగారెడ్డి, హంపయ్య, వెంకటరమణయాదవ్, హరి, గోవిందరెడ్డి, అశ్వత్థరెడ్డి, శ్రీనివాసులు, వేణు, జయరాం, చంద్రారెడ్డి, నరేంద్ర, మునిరాజు, ఈశ్వరయ్య, గంగాధరప్ప పాల్గొన్నారు.

వైసిపి నాయకుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-డి.హీరేహాల్

రాయదుర్గం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డికి మద్దతుగా ఆదివారం స్థానిక వైసిపి నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. డి.హీరేహాల్‌లో ఆదివారం వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసిపి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే నూతన మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్‌తోనే సంక్షేమ పాలన, అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డిని, ఎంపిగా శంకరనారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో సర్పంచి లక్ష్మీ, జడ్పిటిసి హసీనాబాను, ఎంపిటిసి మహేష్, ఎర్రిస్వామి, రహంతుల్లా, జగదీష్, సింగాడి మంజు, హనుమంతరెడ్డి, శివారెడ్డి, తిమ్మారెడ్డి, తొండే వెంకటేష్, కాశీంపీరా, గొల్ల సురేష్, బండ్ల వండరప్ప పాల్గొన్నారు.



వైసిపి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తా..

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క సారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపు తా.. అంటూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉరవకొండ మండల పరిధిలో మైలారంపల్లి గ్రామంలో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా పదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ పేదల జీవితాలను బుగ్గిపాలు చేసిందన్నారు. మరోవైపు రాష్ట్రంలో కూడా టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఈ రెండు పార్టీలూ బిజెపితో జతకట్టి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. మరోసారి మోసం చేసేందుకు వైసిపితోపాటు బిజెపి, టిడిపి, జనసేన కూటమిగా వస్తూ అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నాయన్నారు. వాటిని ప్రజలు నమ్మొద్దన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపిస్తే రైతు రుణమాఫీతో పాటు నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తామన్నారు.

వడదెబ్బకు గురైన బండారు శ్రావణిశ్రీ

శింగనమల : నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఆదివారం వడదెబ్బకు గురయ్యారు. ఎన్నికల నేపథ్యంలో విరామం లేకుండా ప్రచారంలో పాల్గొనడంతో వడదెబ్బకు గురైనట్లు తెలుస్తోంది. దీంతో ఆమె ఇంట్లోనే వైద్యసేవలు పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రజలు, టిడిపి శ్రేణులు, అభిమానులు అనంతపురంలోని ఆమె స్వగృహానికి చేరుకుని పరామర్శిస్తున్నారు. త్వరగా కోలుకుని ప్రచారానికి రావాలని నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

చికిత్స చేయించుకుంటున్న బండారు శ్రావణిశ్రీ

'అనంత' ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి-అనంతపురం

రూరల్ పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయతీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి ఆదివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. అంతేగాకుండా అనంతపురంలో చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

అస్మిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

పెద్దపప్పూరు : తాడిపత్రి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డికి మద్దతుగా ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని గార్లదిన్నె, పసులూరు, కొట్టాలపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జెసి అస్మిత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంబికా లక్ష్మీనారాయణకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆదినారాయణ, పసల కంబగిరి, తబ్జూల రామాంజనేయులు, కమలాకర్, ఆది, చిన్నా, రామాంజి, శివ, తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-శింగనమల

వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి సాధ్యమని ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని గుమ్మేపల్లి, ఏకులనాగేపల్లి, కల్లుమడి, తరిమెల గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కల్లుమడి గ్రామంలో గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో వైసిపికి ప్రజలు బ్రహ్మరథం పట్టి అధికారం కట్టబెట్టారన్నారు. అందుకు తగ్గట్టుగానే సిఎం జగన్ నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందజేశారన్నారు. దీంతో పేద కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు. 2019 మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఐదేళ్ల జగనన్న పాలనలో రెండేళ్లు కరోనా మింగేసినా, ఉన్న మూడేళ్లలోనూ అనేక విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇకపోతే కూటమి మేనిఫెస్టో బూటకమేనన్నారు. నియోజకవర్గంలో టిడిపి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. ఐదేళ్లలో ప్రజలకు కనిపించని టిడిపి అభ్యర్థి ఇప్పుడు ఎన్నికలు రావడంతో ప్రజల్లో వచ్చారన్నారు. అలాంటి వారు కూడా వైసిపిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఓటమి భయంతోనే 'కూటమి' నాయకులు జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు. ప్రజలు టిడిపి వాగ్దానాలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగనన్న

వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, వీరాంజనేయులకు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

అవడం ఖాయమని ధీమా వ్యకం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ తరిమెల కోనారెడ్డి, తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి, కంచెరెడ్డి భాస్కర్‌రెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, నాయకులు బొమ్మన (శ్రీరామిరెడ్డి, నరసింహారెడ్డి, బొమ్మన భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి ఓటు..భవిష్యత్తుకు భరోసా..

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

'తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే.. మన భవిష్యత్తుకు మనం భరోసా ఇచ్చుకున్నట్లే..' అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 43వ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ మల్లెల దుర్గేష్‌తో పాటు దాదాపు 300 మంది, బుడ్డప్పనగర్‌కు చెందిన పలువురు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరందరికీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ చంద్రబాబుకు జిల్లాకు వచ్చిన సమయంలో ఇంత పెద్దస్థాయిలో పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికలకు వారం రోజులు మాత్రమే ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సైనికుల్లా పని చేయాలపి పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో 43వ డివిజన్ కు చెందిన శ్రీనివాసులు, ప్రసాద్, వెంకటేష్, కిరణ్‌కుమార్, భార్గవ్, రాధ, తులసి, జ్యోతి, అలివేలమ్మ, బుడ్డప్పనగర్‌కు చెందిన భజంత్రీ నాగరాజు, ఆరెళ్ల శ్రీనివాసులు, సురేంద్ర, పీకా, చంద్ర, విజయ్, మస్తాన్, మల్లేష్, యోగేంద్ర, రమేష్ తదితరులు ఉన్నారు.

టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

పార్టీలోకి చేరిన వారితో దగ్గుపాటి ప్రసాద్

దగ్గుపాటి సతీమణి ప్రచారం

నగరంలోని 40వ డివిజన్ పరిధిలోని ఆజాద్ నగర్, రహమత్ ఫంక్షన్ హాల్, తదితర ప్రాంతాల్లో దగ్గుపాటి ప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ అనంతపురం ప్రజలు ఇప్పటికే టిడిపికి ఓటువేయాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎందుకంటే కూటమి మేనిఫెస్టోపై సంతోషంగా ఉన్నారన్నారు. మహిళలు కచ్చితంగా టిడిపిని గెలిపించుకోవాలన్న సంకల్పంతో ఉన్నారన్నారు.

హామిలిచ్చి మోసం చేయడం చంద్రబాబు నైజం

ప్రజాశక్తి-వజ్రకరూరు

ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం, ప్రజలను మోసం చేయడం టిడిపి అధినేత చంద్రబాబు నైజమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. ఆదివారం ఉరవకొండ మండల పరిధిలోని వెలుగొండ గ్రామంతోపాటు విడపనకల్లు మండల పరిధిలోని గాజుల మల్లాపురం, ఉండబండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం ఎన్ని హామీలైన ఇచ్చి ప్రజలను మోసం చేసే నైజం చంద్రబాబుది అన్నారు. ఎందుకంటే 2014 లో అధికారం కోసం 600 లకు పైగా హామీలు గుప్పించి ఒక్క హామీ కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడన్నారు. దీన్ని ప్రజలు గుర్తుకు చేసుకోవాలన్నారు. జగన్ అలా కాదని.. 2019 ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. ఇప్పుడు జగన్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో పేదలకు మరింత అండగా నిలుస్తోందని వెల్లడించారు. నూటికి నూరు శాతం హామీలన్నీ నెరవేర్చుతాడని ధీమా వ్యక్తం చేశారు. మరోమారు సీఎంగా జగన్ బాధ్యతలు చేపట్టిన తరువాత మరింత పటిష్టంగా పథకాలు అమలు చేస్తారని వివరించారు. జగన్ పాలన లో రైతులకు రైతు భరోసా, ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ అందించి ఆదుకున్నాడని తెలిపారు. 2023 ఖరీఫ్ కు సంబంధించి పంట నష్టపోయిన రైతులకు కూడా ప్రభుత్వం ఇప్పటికే ఇన్‌పుట్ సబ్సిడీ ప్రకటించారని, త్వరలోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతాయన్నారు. వీటన్నింటినీ ప్రజలు గమనించి ఏ ప్రభుత్వం మంచి చేసిందో గుర్తించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వై.విశ్వేశ్వరరెడ్డి

మాట్లాడుతున్న వై.విశ్వేశ్వరరెడ్డి

వజ్రకరూరు : వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వైసిపి నాయకులు అన్నారు. విడపనకల్ మండల కేంద్రంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణకు మద్దతుగా ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికీ నేరుగా సంక్షేమ పథకాలను చేరువేస్తున్నామన్నారు. ఆయా పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టి జగన్‌ను మరోసారి సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేశాయ్ సిద్ధార్థ, సుంకన్న, గోవప్ప, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.